దేవరకద్ర : చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

మిడ్జిల్‌లో సంబురాలు చేసుకుంటున్న క్రైస్తవులు

జడ్చర్లటౌన్ : బేతని ఎంబీ చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

ఊట్కూర్‌లోని ఎంబీ షాలేమ్ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, యేసుక్రీస్తు ఆరాధనలు

దేవరకద్ర, డిసెంబర్ 25 : మండల కేంద్రంలోని ఎంబీ చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చర్చిలో కేక్‌కట్ చేసి పండుగను ఘనంగా నిర్వహించుకోన్నారు. కొవ్వొత్తులను వెలిగించారు. అదేవిధంగా నక్షత్ర రూపాల్లో ఉన్న సెట్టింగ్‌లను ఇండ్లపై ఎగరవేసి ప్రత్యేక ప్రార్థనలుచే శారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, డిసెంబర్ 25: మిడ్జిల్ మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఉత్సహంగా పాటలు పాడుతూ పాల్గొన్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా చర్చిలను విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. వాడ్యాల, రెడ్డిగూడ, మున్ననూర్, చిల్వేర్, దోనూర్, కొత్తూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులు ఉన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, డిసెంబర్ 25 : మండలకేంద్రంతోపాటు కొల్లూరు, పెద్దపొర్ల, బిజ్వారం గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రీస్తు జన్మదిన వేడుకలకు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో క్రిస్టియన్లు కొత్త బట్టలు ధరించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అ సందర్భంగా పలువురు అనాథలకు క్రిస్మస్ కిట్లు, దుస్తులను పంపిణీ చేశారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, ఎంపీపీ లక్ష్మి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, సరోజస మృద్ధి, రవికుమార్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, డిసెంబర్ 25 : క్రైస్తవుల ఆరాధ్య దైవం యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా సోమవారం జడ్చర్లలోని వివిధ చర్చిల్లో క్రైస్తవులు యేసుక్రీస్తు ఆరాధనలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బేతని ఎంబీ. చర్చిలో మతగురువులు యేసుక్రీస్తు సందేశాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య సందేశకులు రెవ కే.జే.ఎస్. బాబురావు హాజరై మాట్లాడారు. యేసు మార్గదర్శంలో ప్రతిఒక్కరూ నడవాలని సూచించారు. అనంతరం భక్తిగీతాలాపన చేశారు. అలాగే పట్టణంలోని సెంటినరీ ఎం.బీ.చర్చి, ఐపీసీ చర్చి, ఉసన్న చర్చి, యేసుకృపా ప్రార్థన మందిరం, స్విహాన్ ప్రార్థన మందిరం, పెంటకొస్టన్ చర్చి, యేసుక్రీస్తురాజు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ పార్టీల నాయకులు క్రైస్తవులను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, డిసెంబర్ 25: మహ్మదాబాద్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు మండల కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులకు మండల ప్రజాప్రతినిదులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాములు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కృష్ణలో..

కృష్ణ, డిసెంబర్ 25 : మండలంలోని తంగిడిగి, వాసునగర్ గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో కేక్ కటింగ్, క్యాండిల్ సర్వీస్, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, డిసెంబర్ 25 : ఏసుక్రీస్తు జీవితాన్ని సమాజంలోని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకుడు మురళీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సియోన్ చర్చిలో ప్రార్థనా సమయంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం ప్రేమ్‌కుమార్, యాదయ్య, ఫాస్టర్స్ ప్రభుదాస్, సామ్రాట్ పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 25 : అడ్డాకుల మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంబీ సంఘం ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే క్రైస్తవులు కుటుంబ సమేతంగా చర్చికి చేరుకొని సంబురాలను ప్రారంభించారు. రెవ రెండ్ పాస్టర్ చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, మతపెద్దలు పాస్టర్లు ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీ సీ రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, శ్రీహరి, విజయ్‌మోహన్‌రెడ్డి, దశరథరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, ఎంబీ చర్చి పాస్టర్ చంద్రశేఖర్, కార్యద ర్శి మార్కు, ఉపాధ్యక్షుడు ఆనందం, దానియేలు, సామెల్, సాయన్న పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, క్రైస్తవులు

నారాయణపేటలో..

నారాయణపేట, డిసెంబర్ 25 : పట్టణంలోని క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎంబీ చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఫాస్టర్ ఆర్.జాన్‌ముఖ్య అథితిగా హాజరై ఏసు పుట్టుక, బోధనలు వివరించారు. కార్యక్రమంలో ఫాస్టర్ నరేష్, చైర్మన్ రత్నయ్య, ట్రెజరర్ పరంజ్యోతి, సెక్రటరీ వినోద్ పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 25 : కౌకుంట్ల, చిన్నచింతకుంట, గ్రామాల్లో సోమవారం ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి చింతకుంట మండలం నెల్లికొండి గ్రామంలోని ఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కౌకుంట్ల చర్చిలో సర్పంచ్ స్వప్న కిషన్‌రావు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

నర్వలో..

నర్వ, డిసెంబర్ 25 : నర్వ మండలంలోని కల్వాల్, నర్వ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయా గ్రామాల చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నర్వ సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీ నీరజ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, డిసెంబర్ 25 : మండలంలోని తీగల్‌పల్లి, మల్లారెడ్డిపల్లి, కూచూర్, నవాబ్‌పేట, దాయపంతులపల్లి, దేపల్లి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డేవిడ్, శివ, వెంకటయ్య, డానేలు, రాజు, యాదయ్య ఉన్నారు.

జాతీయస్థాయి ట్రోబాల్ టోర్నీకి క్రీడాకారులు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 25: తమిళనాడులో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న సబ్‌జూనియర్ ట్రోబాల్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టుకు జిల్లా క్రీడాకారులు అరవింద్‌నాయుడు, రాఘవేందర్, రుక్మద్దీన్ ఎంపికయ్యారు. వీరిని జిల్లా ట్రోబాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సాదత్‌ఖాన్, అహ్మద్‌హుస్సేన్, ట్రెజరర్ రాంమోహన్‌గౌడ్ పీఈటీ శ్రీను అభినందించారు. జాతీయస్థాయి టోర్నీలో ప్రతిభ చాటి జట్టువిజ యానికి కృషి చేయాలని ఆకాక్షించారు.

ఆర్చరీలో పతకాలు సాధించాలి

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 25: రాష్ట్రస్థాయి ఆర్చరీ టోర్నీలో ప్రతిభ చాటి పతకాలు సాధించాలని జిలా ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ రాంచందర్ అన్నారు. నేటి నుంచి హైదరాబాద్ గచ్చిబౌలిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ టోర్నీకి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. సోమవారం జిల్లా స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. టోర్నీలో సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విలువిద్యలో జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారని, ప్రతిభ గల క్రీడాకారులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కోచ్ జ్ఞానేశ్వర్‌పా ల్గొన్నారు.

ఆల్ ఇండియా సౌత్‌జోన్ పోటీలకు పీయూ విద్యార్థులు

పాలమూరు, డిసెంబర్25: స్థానిక పాలమూరు విశ్వద్యాలయ విద్యార్థులు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పీయూ స్త్రీ, పురుషుల జట్లు బయలు దేరినట్లు పీడీ డా. శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ కేరళ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య వారికి ట్రాక్‌సూట్, యూనిఫామ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో కోచ్‌లు తిరుమలేశ్, రూప, శరణ్య, బసంత్‌రెడ్డి ఉన్నారు.

తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులపై నిర్లక్ష్యం

గండీడ్, డిసెంబర్ 25: మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మండలంలోని కొండెడ్డిపల్లికి 15 రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకొనే సమయంలో మాలో మాకు గొడవలు అవుతున్నాయని మహిళలు వాపోతున్నారు. త్వరగా మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. కాగా ఈ గ్రామం నుంచి వెళ్తున్న రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో పైప్‌లైన్ పలిగింది.

క్రిస్మస్ బట్టల పంపిణీలో సమాచారమే లేదు..

మాగనూర్, డిసెంబర్ 25 : మండల కేంద్రంలో క్రిస్మస్ పండగ బట్టల పంపిణీలో తమకు సమాచారమే లేదని జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ మండలాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగనూరులో సోమవారం క్రైస్తవులకు అధికారికంగా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న మండల ప్రజాప్రతినిధులు అయినటువంటి ఎంపీపీ, జెడ్పీటీసీలకు సమాచారం ఇవ్వాలనే ఆలోచన లేకుండ అధికారులు పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్తల్ నియోజకవర్గం వ్యాప్తంగా క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో కూడా మండలఅ ధికారులుఎలాం టిసమా చారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాపాలన సక్రమంగా నిర్వహించాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, డిసెంబర్ 25: ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు పథకాల అమలు కోసం జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ప్రజాపాలన సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామన్నారు. లబ్ధిదారుల నుంచి తీసుకున్న దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, రసీదు సైతం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి దరఖాస్తును డిజిటలైజ్ చేయాలన్నారు. కార్యక్రమం నిర్వహణ కోసం మండలంలో తాసీల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని, ఎంపీడీవో అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 26 మధ్యాహ్నం 12గంటలలోపు గ్రామాల వారీగా ప్రజాపాలన షెడ్యూల్ సమర్పించాలన్నారు. గ్రామ సభల నిర్వహణపై దండోరా వేయించాలన్నారు. గ్రామసభలో ప్రతి టీంలో 4 నుంచి 6 మంది సిబ్బందిని నియమించాలని, 3 నుంచి 6 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని మేజర్ గ్రామాల్లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామసభలో లబ్ధిదారులకు తాగునీరు, షామియానాలు, ప్రాథమిక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాపాలన విజయవంతం చేసే బాధ్యత అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఆర్డీవో రాంచందర్, డీఆర్డీవో గోపాల్‌నాయక్, డీఏవో జాన్‌సుధాకర్, జెడ్పీ సీఈవో శైలజ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్త జయంతి ఉత్సవాలు

జడ్చర్లటౌన్, డిసెంబర్25 : దత్త జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం బాదేపల్లిలోని దత్తమందిరంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు ఉమాదేవి, శ్రావణి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జడ్చర్లలోని పారిశ్రామికవాడలోని దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు. భక్తిగీతాలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు.

శబరికి బయలుదేరిన స్వాములు

మక్తల్‌టౌన్/నారాయణపేట టౌన్, డిసెంబర్ 25 : అయ్యప్ప మాల ధరించి ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్పను కొలుస్తున్నటువంటి మక్తల్ అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని సోమవారం కాలినడకతో శబరికొండకు బయలుదేరి వెళ్లారు. నారాయణపేట మండలం సింగారం గ్రామంలో గురుస్వామి అశోక్ స్వగృహంలో మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు వినాయక, సుబ్రహ్మణ్య, అయ్యప్ప చిత్రపటాలతో కలశపూజ, నైవేద్యం, మహామంగళహారతి నిర్వహించారు. కౌన్సిలర్ నారాయణమ్మ, 18వ పాదం గురుస్వామి వెంకట్రాములు దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు రవి కిరణ్, శివరాజ్‌పాటిల్, భీమప్ప, రఘు, అంజి, దేవేందర్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

చెరువులో పడి వ్యక్తి మృతి

భూత్పూర్, డిసెంబర్ 25 : మున్సిపాలిటీ పరిధిలోని సిద్దాయపల్లిలో నివాసం ఉంటున్న రాములు(35) ప్రమాదవశాత్తు ఆదివారం అమిస్తాపూర్‌లోని రాందాస్ చెరువులోపడి మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు వికారబాద్‌కు చెందిన వ్యక్తికాగా, తన కుటుంబ సభ్యులతో ఎనిమిది ఏండ్ల కింద వచ్చి నివాసం ఉంటున్నట్లు పేర్కొన్నారు.

రన్నింగ్ ట్రైన్ నుంచి దూకిన వ్యక్తి..

జడ్చర్లటౌన్, డిసెంబర్ 25 : సికింద్రాబాద్ నుంచి కర్నూల్‌వైపు వెళ్తున్న జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో నుంచి ఓ వ్యక్తి బయటికి దూకిన ఘటన సోమవారం జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం జడ్చర్లలోని గౌరిశంకర్‌కాలనీలో నివాసముంటున్న పర్వత్‌రెడ్డి సోమవారం కాచిగూడ నుంచి జడ్చర్లకు వచ్చేందుకు జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. జడ్చర్ల రైల్వేస్టేషన్‌కు చేరుకోగానే రైల్వేస్టేషన్‌లో రైలు ఆపకపోవడంతో రైలులో నుంచి ప్లాట్‌ఫాంపైకి దూకాడు. దీంతో అతనికి బలమైన గాయాలయ్యాయి. వెంటనే రైల్వేస్టేషన్ సిబ్బంది అతడిని చికిత్స నిమిత్తం జడ్చర్లలోని వంశీ దవాఖానకు తరలించారు. జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జడ్చర్ల స్టాప్ లేదని రైల్వేస్టేషన్ సిబ్బంది తెలిపారు.

కారు, బైక్ ఢీ: ఒకరు మృతి

దామరగిద్ద, డిసెంబర్ 25: మండలంలోని పిడ్డెంపల్లి గ్రామ స్టేజీవద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. పిడ్డెంపల్లికి చెందిన సుదర్శన్‌రెడ్డి తన కొడుకుతో కలిసి బైక్‌పై దామరగిద్దకు వెళ్తుండగా స్టేజ్ వద్ద యానగుంది వైపు నుంచి నారాయణపేట వైపు వెళ్తున్న కారు ఢీకొన్నది. దీంతో సుదర్శన్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, కొడుకు సాయిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలియడంతో వారిని దవాఖానకు తరలించి, ఘనటపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో..

మూసాపేట, డిసెంబర్ 25 : రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలకు గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు అడ్డాకుల మండలం పోన్నకల్ అనుబంధ గ్రామం దెబ్బపల్లికి చెందిన శ్రీనివాసులు ఆయన భార్య చంద్రకళ ప్రస్థుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. కాగా సోమవారం ఉదయం ఇద్దరు కలిసి గ్రామం నుంచి మోటర్ సైకిల్‌పై హైదరాబాద్‌కు వెళ్లేందుకు బయలు దేరగా మార్గమధ్యలో మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై పోగమంచు ఎక్కువగా ఉండడంతో ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం సడన్‌బ్రేక్ వేయడంతో ఆ వాహనానికి మోటర్‌సైకిల్ ఢీ కొట్టడంతో శ్రీనివాసులుకు బలమైన గాయా లు, చంద్రకళకు కాలు విరిగినట్లు తెలిపారు. స్థానికులు వారిని ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

ఊట్కూర్, డిసెంబర్ 25 : బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట మండలం బండకొండకు చెందిన రాఘవేంద్రారెడ్డి, తన భార్యతో బైక్‌పై సోమవారం సాయంత్రం మక్తల్ పట్టణానికి బయలుదేరగా, ఊట్కూర్ శివారులోని పెద్దచెరువు వంతెన వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. బలమైన గాయాలు తగలడంతో స్థానికులు, వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడినుంచి అంబులెన్స్‌లో నారాయణపేట జిల్లా దవాఖానాకు తరలించారు.

పీయూ ల్యాబ్ అసిస్టెంట్ మృతికి సంతాపం

పాలమూరు, డిసెంబర్ 25: పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గం, పెద్దకొత్తపల్లి మండలం నారాయణపల్లికి చెందిన సత్యనారాయణ కొన్నిరోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతూ, ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగ తాయారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం వద్ద పీయూ ఉద్యోగులు, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మంచి పనులే చిరస్మరణీయంగా నిలుస్తాయి

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

పుష్పలత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ

నవాబ్‌పేట, డిసెంబర్25: సమాజంలో మనం చేసే మంచి పనులే చిరస్మరణీయం గా నిలుస్తాయని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దర్పల్లి గ్రామానికి చెందిన రిటర్డ్ వీఆర్వో, బీఆర్ఎస్ నాయకులు ఏదుట్ల రాంరెడ్డి, భార్య పుష్పలత విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. పుష్పలత కాంస్య విగ్రహాన్ని కుటుంబ సభ్యులు గ్రామంలో ఏర్పాటు చేయగా, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నర్సిములు, సర్పంచ్ వెంకటేశ్, నాయకులు మహిపాల్ రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మార్గంలో నడవాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పాలమూరు, డిసెంబర్ 25 : ఈ లోకానికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతో అవసరం అని ఆయన చూపించిన మార్గంలో అందరూ నడవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబీసీ చర్చిలో క్రిస్మర్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రజలు కులమత భేదాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని, అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ కాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనిషి ఎప్పుడైతే అహంకారాన్ని వదిలి తోటివారితో ఆత్మీయంగా ఉంటారో దైవం వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు పృథ్వీరాజ్, ప్రసాద్, తిమ్మరాజ్, వెంకటయ్య, మెరిగ్రేస్‌తోపాటు ఎంబీసీ చర్చి సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు మోటరు ప్రారంభం

మోటరును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి

కృష్ణ, డిసెంబర్ 25 : మండలంలోని ముడుమాల గ్రామంలో సోమవారం మంచినీటి బోరు మోటరును ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సర్పంచ్ బూడిద తాయమ్మవెంకటప్పతో కలి